www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 145 | హైదరాబాద్ | బుధవారం | 13-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సీబీఐకి వామనరావు దంపతుల హత్యకేసు..



హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):

న్యాయవాదులు గట్టు వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు.

గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు గృహ నిర్బంధం

**పెద్దమ్మ గుడిలో కుంకుమార్చనకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు**

**ఇటీవల ధ్వంసమైన ఆలయాన్ని సందర్శించాలని బీజేపీ నేతల నిర్ణయం**

**హర్ ఘర్ తిరంగా యాత్రకూ ఆటంకం**

**ప్రభుత్వ తీరుపై బీజేపీ నేతల తీవ్ర ఆగ్రహం**



హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):

హైదరాబాద్‌లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు ఈ ఉదయం ఆయన నివాసంలోనే గృహ నిర్బంధం చేశారు. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ గుడికి వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ చర్యలు తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేసిన బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిలో

## కాంగ్రెస్ 20 నెలల్లో చేసిన అప్పు

# 2.2 లక్షల కోట్లు!

**తట్టెడు మట్టి ఎత్తలేదు.. ప్రాజెక్టులకు ఒక్క ఇటుకైనా పేర్చలేదు**

**అయినా అప్పుల్లో సరికొత్త రికార్డు నెలకొల్పిన రేవంత్ సర్కార్**

**కాంగ్రెస్ ఏలుబడిలో సగటున రోజుకు చేస్తున్న అప్పు 356 కోట్ల రూపాయలు**

**రెండేండ్లలో కొత్త ప్రాజెక్టులు చేపట్టలేదు.. ఉన్నవీ పూర్తి చేయలేదు**

**ప్రకటనలే తప్ప చెప్పుకోదగ్గ భారీ నిర్మాణమేదీ చేపట్టని ప్రభుత్వం**

**మరోవైపు రాష్ట్ర ఆదాయం పతనం.. ఆర్థికవ్యవస్థ అతలాకుతలం**

**ఉద్యోగుల నెలవారీ జీతాలకూ పైసల్లేని స్థాయికి రాష్ట్ర ఖజానా ఖాళీ**

**ప్రతినెలా సగటున రూ.10 వేల కోట్ల వరకు అప్పు చేస్తున్న సర్కారు**

**దివాలా రాష్ట్రంగా చిత్రీకరించడంతో రాని కంపెనీలు, పెట్టుబడులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుతప్పిన అప్పులపై ఆర్థికవేత్తల ఆందోళన**







హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 20 నెలలు మాత్రమే గడిచింది. కానీ ఈ కాలంలోనే తీసుకున్న అప్పులు ఎంతో తెలుసా? అక్షరాలా 2.17 లక్షల కోట్లు. మరి.. అప్పుల ద్వారా తెచ్చిన ఈ నిధులను ఏం చేసినట్టు?. గత 20 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క భారీ ప్రాజెక్టును కూడా చేపట్టలేదు. కాళేశ్వరం వంటి సాగునీటి ప్రాజెక్టును నిర్మించింది లేదు, సచివాలయం, కలెక్టరేట్లు వంటి ఆత్మగౌరవ భవనాల నిర్మాణాల కోసం ఒక్క ఇటుక పేర్చింది కూడా లేదు. పోనీ.. దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్న పాపాన కూడా పోలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.

చివరికి కాంగ్రెస్ ప్రచారం చేసుకున్న ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కూడా అమలు చేయకుండానే రికార్డుస్థాయిలో అప్పులు తెస్తున్నారని మండిపడుతున్నారు. మరి తెచ్చిన అప్పులన్నీ ఎక్కడికిపోయాయని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి

## ఆసియా కప్‌కు భారత జట్టు.. ఎంపికపై సర్వత్రా ఆసక్తి

**ఆసియా కప్ కోసం ఈ నెల 19 లేదా 20న భారత జట్టు ఎంపిక**

**కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్‌పై ఆధారపడిన సెలక్షన్**

**టాప్ ఆర్డర్‌లో తీవ్ర పోటీ.. జైస్వాల్, సాయి సుదర్శన్‌లకు కష్టమే**

**రెండో వికెట్ కీపర్ స్థానం కోసం జితేశ్, ధ్రువ్ జురెల్ మధ్య పోటాపోటీ**

**మూడో పేసర్ స్థానం కోసం ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య తీవ్ర పోటీ**




హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):

ఇంగ్లండ్ పర్యటనను విజయవంతంగా ముగించిన భారత క్రికెట్ జట్టు తదుపరి కీలక టోర్నీ ఆసియా కప్‌పై దృష్టి సారించింది. ఈ టోర్నీ కోసం భారత జట్టును ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ నెల

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..

### ఆరోపణలను రుజువు చేయాలని సవాల్..!

**ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్**

**కేంద్ర మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం**

**రాజకీయ ఉనికి కోసం ఇలా దిగజారి మాట్లాడటం సరికాదన్న మాజీ మంత్రి**

**బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్**




హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):

కేంద్రమంత్రి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. ఫోన్ల ట్యాపింగ్ కేసులో అసత్యాలు మాట్లాడినందుకు నోటీస్ పంపినట్లు తెలిపారు. బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక ప్రజాప్రతినిధిపై అసత్య ఆరోపణలు చేయడం

నేను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నదమ్ములం అనే విషయం

## హైకమాండ్ కు తెలియదా?

**మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనం**

**తనకు పదవి రాకుండా అడ్డుకుంటున్నది ఎవరని మండిపాటు**

**తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్**



2

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల రిలేషన్.. అసలు విషయం చెప్పిన గువ్వల బాలరాజు

**రేవంత్ రెడ్డి వ్యవహారం కూడా కేసీఆర్ తరహాలోనే**

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కలిసిన రాజకీయాలు**

**రాహుల్ గాంధీపై గువ్వల బాలరాజు విమర్శలు**

**జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు**



హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):

బీఆర్ఎస్ – కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ సంబంధాలపై మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు గువ్వల బాలరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వ్యవహరించిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి కూడా వ్యవహరిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొంతు నొక్కే విధానాన్ని అవలంబిస్తోందని ఆయన విమర్శించారు.

"కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలసి నడుస్తున్నాయి. 'నువ్వు కాకుంటే నేను, నేను కాకుంటే నువ్వు' అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి" అని బాలరాజు వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం చదవలేదని, దేశ ఖ్యాతిని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని, ఆయన ఎప్పటికీ ప్రధాని కాలేరని అన్నారు. తెలంగాణ, జార్ఖండ్, కర్ణాటక, తమిళనాడుల్లో కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందో-EVMలతోనా,

## బంగారంపై సుంకాలు ఉండవు..

**బంగారం దిగుమతులపై ఎలాంటి సుంకాలు విధించడం లేదన్న ట్రంప్**

**కొన్ని రోజులుగా మార్కెట్‌లో కొనసాగుతున్న గందరగోళానికి తెర**

**స్విస్ గోల్డ్ బార్స్‌పై సుంకాలంటూ వచ్చిన వార్తలతో మొదలైన అనిశ్చితి**

**చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ల గడువును మరో 90 రోజులు పొడిగిస్తూ ఉత్తర్వులు**



2

## కేసీఆర్ ఫామ్ హౌస్ లో క్షుద్రపూజలు అంటూ పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు

**కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై జగదీశ్ రెడ్డి విమర్శలు**

**ఇద్దరు మంత్రులు అసమర్థులని వ్యాఖ్య**

**గోదావరి నీటిని ఏపీకి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపాటు**



2

## ప్రతి టౌన్‌లో 'మహిళా మార్ట్'లు ఏర్పాటు కావాలి

**ఖమ్మం మహిళా మార్ట్‌కు మంచి ఆదరణ**

**రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణపై సీఎం రేవంత్ ఆకాంక్ష**

**మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వ దృష్టి**

**ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్‌కు కొత్త వేదిక**



2

## అలుగులు పోస్తున్న పాలేరు, వైరా జలాశయాలు

**ఎగువ ప్రాంతాల్లో వర్షా లతో నిండుకుండల్లా పాలేరు, వైరా రిజర్వాయర్లు**

**గేట్ల నుంచి అలుగులు పోస్తున్న దృశ్యాలు**

**మహబూబాబాద్, సూర్యపేట జిల్లాల వర్షపాతంతో ఖమ్మంలో వరదలు**

**రైతులకు వరప్రసాదంగా ఈ వర్షా లు**



2

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు గృహ నిర్బంధం

మొదటిపేజీ తరువాయి



కుంకుమార్చన చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రామచందర్‌రావు వెళ్తారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఆయనను ఇంటి నుంచి బయటకు రాకుండా నిర్బంధించారు. ఈ పరిణామంతో ఆయన సికింద్రాబాద్, గోషామహల్ నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన 'హర్ ఘర్ తిరంగా' యాత్రకు కూడా ఆటంకం ఏర్పడింది.

రామచందర్‌రావు గృహ నిర్బంధాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల నాయకులను అణచివేయాలని చూడటం దురదృష్టకరం. నిర్బంధాలతో కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం" అని విమర్శించారు.

గత ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనలో తేడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని మనోహర్ రెడ్డి హెచ్చరించారు.

# నేను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నదమ్ములం అనే విషయం హైకమాండ్ కు తెలియదా?

- మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనం
- తనకు పదవి రాకుండా అడ్డుకుంటున్నది ఎవరని మండిపాటు
- తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



తనకు మంత్రి పదవి రాకపోవడంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుకుంటున్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. తనను పార్టీలోకి తీసుకున్నప్పుడు తాను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నదమ్ములం అనే విషయం పార్టీ హైకమాండ్ కు తెలియదా? అని అసహనం వ్యక్తం చేశారు. అన్నదమ్ములం ఇద్దరమూ సమర్థులం అయినప్పుడు... ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేముందని ప్రశ్నించారు. కొంత ఆలస్యమైనా ఓపికపడతానని, కానీ, తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చారని... ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య, ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా పరిస్థితి ఉందని రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పుడు... 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటని ప్రశ్నించారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా చేసిన తాను మంత్రి పదవికి అన్ని విధాలా అర్హుడినని చెప్పారు.

# ఆసియా కప్‌కు భారత జట్టు.. ఎంపికపై సర్వత్రా ఆసక్తి

మొదటిపేజీ తరువాయి

19 లేదా 20న సమావేశం కానుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా ఆటగాళ్లందరి ఫిట్‌నెస్‌పై బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) నుంచి వైద్య నివేదిక అందిన తర్వాతే తుది జట్టును ప్రకటించనున్నారు. ఇప్పటికే సూర్యకుమార్ నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించడం గమనార్హం.

**సెలక్టర్లకు టాప్ ఆర్డర్ తలనొప్పి**

ప్రస్తుత భారత జట్టులో టాప్ ఆర్డర్ బ్యాటర్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. దీంతో జట్టు ఎంపిక సెలక్టర్లకు కత్తి మీద సాములా మారింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన టాప్5 బలంగా ఉండటంతో, ప్రస్తుత కూర్పులో పెద్దగా మార్పులు చేయకపోవచ్చని తెలుస్తోంది. అయితే, టెస్టుల్లో అద్భుత ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్ ఐపీఎల్‌లోనూ రాణించడంతో అతడిని విస్మరించలేని పరిస్థితి.

"ప్రస్తుత ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ప్రపంచ నంబర్ 1 బ్యాటర్. గత సీజన్‌లో సంజూ శాంసన్ బ్యాట్‌తో పాటు కీపర్‌గానూ అద్భుతంగా రాణించాడు. కాబట్టి ఎంపిక కఠినంగానే ఉంటుంది. టాప్ ఆర్డర్‌లో అద్భుతంగా ఆడే ఆటగాళ్లు చాలా మంది ఉండటం సెలక్టర్లకు అసలు సమస్య" అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి పీటీఐ వార్తా సంస్థకు తెలిపినట్లు సమాచారం. ఈ పోటీ కారణంగా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌లకు జట్టులో చోటు దక్కడం కష్టంగానే కనిపిస్తోంది. ఇక, వన్డేల్లో మొదటి ఎంపిక కీపర్‌గా ఉన్న కేఎల్ రాహుల్ టీ20ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయకపోవడంతో అతడిని పరిగణనలోకి తీసుకునే అవకాశం లేదు.

**కీపింగ్, ఆల్‌రౌండర్ల స్థానాలు**

జట్టులో మొదటి వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ స్థానం దాదాపు ఖాయం కాగా, రెండో వికెట్ కీపర్ స్థానం కోసం జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ మధ్య గట్టి పోటీ నెలకొంది. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున ఫినిషర్‌గా జితేశ్ ఆకట్టుకోగా, గత టీ20 సిరీస్‌లో జురెల్ జట్టులో ఉన్నాడు.

ఇక, ఆల్‌రౌండర్ల విషయానికొస్తే, హార్దిక్ పాండ్య ప్రధాన పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా కొనసాగనున్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో గాయపడిన నితీశ్ కుమార్ రెడ్డి టోర్నీ నాటికి కోలుకోవడం అనుమానమే. దీంతో ఇంగ్లండ్‌పై రాణించిన శివమ్ దూబేకు జట్టులో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లు ఎంపిక కానున్నారు.

పేస్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ జట్టులో ఉండడం ఖాయం. కాగా, మూడో పేసర్ స్థానం కోసం ఐపీఎల్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణ, అద్భుతమైన బంతులతో ఆకట్టుకుంటున్న హర్షిత్ రాణాల మధ్య తీవ్ర పోటీ ఉంది.



# బంగారంపై సుంకాలు ఉండవు..

- బంగారం దిగుమతులపై ఎలాంటి సుంకాలు విధించడం లేదన్న ట్రంప్
- కొన్ని రోజులుగా మార్కెట్‌లో కొనసాగుతున్న గందరగోళానికి తెర
- స్విస్ గోల్డ్ బార్స్‌పై సుంకాలంటూ వచ్చిన వార్తలతో మొదలైన అనిశ్చితి
- చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ల గడువును మరో 90 రోజులు పొడిగిస్తూ ఉత్తర్వులు

**అమెరికా ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



అంతర్జాతీయ మార్కెట్లను కొన్ని రోజులుగా కలవరపెడుతున్న ఊహాగానాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరదించారు. బంగారం దిగుమతులపై తమ ప్రభుత్వం ఎలాంటి సుంకాలు (టారిఫ్‌లు) విధించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో ఒకే ఒక్క వాక్యంతో "బంగారంపై సుంకాలు ఉండవు!" అని పోస్ట్ చేశారు. దీంతో పసిడి వాణిజ్యంపై నెలకొన్న గందరగోళానికి తెరపడినట్లయింది.

ఇటీవల స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి అయ్యే 1 కిలోగ్రాము, 100 ఔన్సుల గోల్డ్ బార్స్‌పై అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం సుంకాలు విధించవచ్చని ఒక వార్త హల్‌చల్ చేసింది. ఈ వార్తలతో బంగారంపై దేశాలవారీగా సుంకాలు విధిస్తారేమోనన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఈ రకం గోల్డ్ బార్స్‌ను కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఫ్యూచర్స్ కాంట్రాక్టుల కోసం, అలాగే ఆభరణాల తయారీ, పారిశ్రామిక అవసరాల కోసం ఎక్కువగా వినియోగిస్తారు. సుంకాలు విధిస్తే అంతర్జాతీయంగా బంగారం సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతుందని స్విస్ తయారీదారుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రకటనతో మార్కెట్ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

**చైనా టారిఫ్‌ల గడువు పొడిగింపు**

బంగారంపై స్పష్టతనిచ్చిన సమయంలోనే, చైనాతో వాణిజ్య వివాదం విషయంలో ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ల గడువును మరో 90 రోజులు పొడిగిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. వాస్తవానికి ఈ గడువు ఆగస్టు 12వ తేదీ అర్ధరాత్రితో ముగియాల్సి ఉంది. అమెరికా సోయాబీన్స్ కొనుగోళ్లను నాలుగు రెట్లు పెంచాలని చైనాను కోరిన మరుసటి రోజే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# కేసీఆర్ ఫామ్ హౌస్ లో క్షుద్రపూజలు అంటూ పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు

- కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై జగదీశ్ రెడ్డి విమర్శలు
- ఇద్దరు మంత్రులు అసమర్థులని వ్యాఖ్య
- గోదావరి నీటిని ఏపీకి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపాటు

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ లో క్షుద్రపూజలు అంటూ వీరిద్దరూ పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వీరిద్దరికీ హెలికాప్టర్ల ఆర్భాటాలు, కమీషన్ల దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదని విమర్శించారు.

గోదావరి నీటిని ఏపీకి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇద్దరూ అసమర్థులు కాబట్టే ఇదంతా జరుగుతోందని విమర్శించారు. నల్గొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ను కోమటిరెడ్డి సొంత కార్యాలయంగా మార్చుకున్నారని మండిపడ్డారు.

నాగార్జున సాగర్ నుంచి వందల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నా వీరు పట్టించుకోవడం లేదని జగదీశ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎనిమిదేళ్లు చెరువులను నిండుగా ఉంచి, ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కోమటిరెడ్డి, ఉత్తమ్ మంత్రులు అయ్యాక పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు.

# అలుగులు పోస్తున్న పాలేరు, వైరా జలాశయాలు

- ఎగువ ప్రాంతాల్లో వర్షా లతో నిండుకుండల్లా పాలేరు, వైరా రిజర్వాయర్లు
- గేట్ల నుంచి అలుగులు పోస్తున్న దృశ్యాలు
- మహబూబాబాద్, సూర్యపేట జిల్లాల వర్షపాతంతో ఖమ్మంలో వరదలు
- రైతులకు వరప్రసాదంగా ఈ వర్షా లు

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**

ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలతో ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా రిజర్వాయర్ నిండాయి. రిజర్వాయర్ల నుంచి అలుగులు పోస్తున్నాయి. మహబూబాబాద్, సూర్యపేట జిల్లాలో కురిసిన వర్షాలతో ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజక వర్గంలో చెరువులన్నీ నిండి అలుగులు పోస్తున్నాయి. కొన్ని చోట్ల రోడ్ల పైకి నీళ్లు చేరుకున్నాయి. అదేవిధంగా పాలేరు జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంది. పాలేరు జలాశయం 23 అడుగులు ఉండగా నిండటంతో గేట్ల నుంచి అలుగులు పోస్తున్నాయి. అదే విధంగా వైరా రిజర్వాయర్ కి పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలతో రిజర్వాయర్ నిండింది. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 18 అడుగులు నిండగా అలుగుల నుంచి ప్రవహిస్తున్నాయి. కిన్నెరసాని ప్రాజెక్టు లో భారీగా నీరు చేరుకున్నాయి. ఈ వర్షాలు రైతులకి ఎంతో ప్రయోజన కరంగా ఉంది.



# ప్రతి టౌన్‌లో 'మహిళా మార్ట్'లు ఏర్పాటు కావాలి

- ఖమ్మం మహిళా మార్ట్‌కు మంచి ఆదరణ
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణపై సీఎం రేవంత్ ఆకాంక్ష
- మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వ దృష్టి
- ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్‌కు కొత్త వేదిక

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



ఖమ్మం జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి దోహదం చేసే విధంగా ఏర్పాటు చేసిన 'మహిళా మార్ట్' విజయవంతంగా కొనసాగుతోంది. ఈ మార్ట్‌లో స్థానిక మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు విక్రయానికి అందుబాటులో ఉన్నాయి. ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే మంచి ఆదరణ లభించడంతో, వ్యాపారం చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవకాశాలు విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మంగళవారం తన ట్విట్టర్ (X) ఖాతా ద్వారా స్పందించారు. ప్రజా ప్రభుత్వ సంకల్పం... అధికారుల కార్యచరణ... ఆడబిడ్డల ఆచరణకు... ప్రతిరూపం ఖమ్మంలో... దిగ్విజయంగా నడుస్తోన్న... ఈ 'మహిళామార్ట్'. ఇందులో భాగస్వాములైన... ప్రతి ఒక్కరికి నా అభినందనలు. రాష్ట్రంలో... ప్రతి టౌన్ లో ఇటువంటి 'మహిళా మార్ట్' లు ఏర్పాటు కావాలి ఆకాంక్షిస్తున్నా.' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మహిళా మార్ట్ ద్వారా మహిళలకు ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు లభిస్తున్నాయి. ఈ మోడల్‌ను ఇతర పట్టణాలకు విస్తరించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది.

# బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..

మొదటిపేజీ తరువాయి




సరికాదంటూ నోటీసులలో పేర్కొన్నారు. బండి సంజయ్ తన రాజకీయ ఉనికి కోసమే అసత్యపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అసత్య ఆరోపణలు చేసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని లీగల్ నోటీసులలో డిమాండ్ చేశారు. భవిష్యత్‌లోనూ అసత్య ఆరోపణలు చేయకుండా ఉండాలని పేర్కొన్నారు. లేదంటే క్రిమినల్ చర్యలకు కూడా బాధ్యులు కావాల్సి వస్తుందని హెచ్చరించారు.


అయితే ఫోన్ ట్యాపింగ్ అంశంపై బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఆయనకు లీగల్ నోటీస్‌లు పంపకముందే తిప్పికొట్టారు. బాధ్యాతయుతమైన కేంద్రమంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో చిల్లరగా, దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. దమ్ముంటే ఆరోపణల్లో ఒక్క శాతం నిజమున్నా నిరూపించాలని సవాల్ చేశారు. లేదంటే ఆరోపణలను ఉపసంహరించుకొని 48 గంటల్లో బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. లీగల్ నోటీసులు పంపిస్తున్నానని, 48 గంటల్లో స్పందించకుంటే కోర్టుకు ఈడుస్తానని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

సున్నితమైన అంశంపై సంజయ్ హద్దు మీరి మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. కనీసం కామన్ సెన్స్ లేకుండా, వాస్తవాలను తెలుసుకోకుండా, అసంబద్ధమైన, దిగజారుడు, థర్డ్‌క్లాస్ స్థాయిలో చిల్లర కామెంట్లు చేయడం ఆయనకు రివాజుగా మారిందని నిప్పులు చెరిగారు. రాజకీయాల్లో చవకబారు పబ్లిసిటీ కోసం, మీడియా దృష్టిని ఆకర్షించేందుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ అంశం ఎంత సున్నితమైందో, చట్టపరంగా ఎంత కఠినమైందో సంజయ్‌కి తెలియకపోవడం విడ్డూరమని, కేంద్రమంత్రిగా ఉన్న సంజయ్‌కి నిఘా వ్యవస్థల పనితీరు, విధానాలపై కనీస అవగాహన, పరిజ్ఞానం, ఇంగిత జ్ఞానం కూడా లేకపోవడం దురదృష్టకరమని ఎద్దేవాచేశారు.

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సంజయ్..ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను వక్రీకరిస్తున్నారని, సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రమంత్రిగా పనిచేయడం అంటే ఢిల్లీ బాసులకు చెప్పులు మోసేంత ఈజీ కాదనే విషయం గ్రహించాలని దెప్పిపొడిచారు. ఫోన్ ట్యాపింగ్‌పై సంజయ్ మాట్లాడిన ప్రతిసారీ దిగజారుతున్నారని, తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. మీడియాలో ఛీప్ పబ్లిసిటీ కోసం వీధి నాటకాలు ఆడుతున్నారని విరుచుకుపడ్డారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల రిలేషన్.. అసలు విషయం చెప్పిన గువ్వల బాలరాజు

మొదటిపేజీ తరువాయి




బ్యాలెట్ పేపర్‌తోనా అనే ప్రశ్నలు లేవనెత్తారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రామచందర్ రావును అడ్డుకోవడం హిందూ సమాజాన్ని సంఘటితం కాకుండా చేయడానికేనని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాజకీయ యావలో నిమగ్నం కావొద్దని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని, 2034 వరకు సీఎంగా ఉండాలనుకుంటే అభ్యంతరం లేదని, కానీ మహిళలను అవమానించే విధంగా వ్యవహరించిన కాంగ్రెస్‌కు ప్రజలు ఓటుతో బొంద పెడతారని అన్నారు.

"మీ అరాచకాలకు చెక్ పెడతాం, బీజేపీ జెండా ఎగురవేస్తాం" అని స్పష్టం చేశారు. రాజాసింగ్ తనను ఉద్దేశించి మాట్లాడలేదని, గత రెండు సార్లు తాను కూడా ఎమ్మెల్యే అయిన విషయాన్ని ఆయనకు తెలుసని అన్నారు. "నేను పదవుల కోసం బీజేపీలోకి రాలేదు" అని బాలరాజు స్పష్టం చేశారు. ఫార్మ్‌హౌస్ కేసులో లంచాలు తీసుకున్నారనే ఆరోపణలపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

# కాంగ్రెస్ 20 నెలల్లో చేసిన అప్ప 2.2 లక్షల కోట్లు!

మొదటిపేజీ తరువాయి



నుంచి నేటి వరకు సేకరించిన రుణాల మొత్తం రూ.2.17 లక్షల కోట్లు. అంటే 610 రోజుల్లో చేసిన అప్పు ఇది. ఈ లెక్కన గణిస్తే ప్రభుత్వం రోజుకు రూ.355.73 కోట్ల చొప్పున, గంటకు దాదాపు రూ.15 కోట్ల చొప్పన రాష్ట్రంపై, రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం మోపిందన్నది సుస్పష్టం. ఇవేవో బీఆర్ఎస్ నేతలు చెప్తున్న సొంత లెక్కలు కావు. కాగ్, ఆర్బీఐ చెప్తున్న పక్కా గణాంకాలు. మొదటి 15 నెలల్లో అంటే 2023 డిసెంబర్ నుంచి 2025 మార్చి వరకు రూ.1.66 లక్షల కోట్ల రుణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించింది.

202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.31,900 కోట్లు సమీకరించారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా కార్పొరేషన్ల ద్వారా రూ.18.900 కోట్ల అప్పులు తీసుకున్నారు. ఇలా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2025 ఆగస్టు 11 నాటికి దాదాపు 21 నెలల కాలంలో ఎఫ్ఆర్‌బీఎం, నాన్‌ఎఫ్ఆర్‌బీఎం రుణాలతో కలిపి రూ.2.17 లక్షల కోట్ల భారీ రుణాన్ని సేకరించింది. బీఆర్ఎస్ సర్కారు రాష్ట్రంపై రూ.7 లక్షల అప్పుల భారం మోపిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత ప్రతి సభలోనూ కాంగ్రెస్ నేతలు బూరద జల్లుతూ వచ్చారు. కానీ తాము కేవలం 20 నెలల స్వల్ప వ్యవధిలోనే చేసిన రికార్డు స్థాయి అప్పుల గురించి మాత్రం నోరు విప్పడం లేదు.



## ఓపి రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలి స్టాఫ్ నర్స్ రాస్తూ మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు... జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట పవర్ నంగనూరు ఆగస్టు 12:**

మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండర్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ అందరి డిప్యూటెషన్లో రద్దు చేశామని తెలిపారు. ఓపి రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని స్టాఫ్ నర్స్ రాస్తూ మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.





## లచ్చ పేటలో పందుల స్వైర విహారం..

**దుబ్బాక సిద్ధిపేట పవర్ ఆగస్టు 12 ప్రతినిధి**

దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేటలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. రెండు వార్డులలో ఎక్కడ చూసినా పందులే దర్శనం ఇస్తున్నాయి. వీటివల్ల ఇంటి పరిసర ప్రాంతాలు అద్వాన్నంగా తయారై పిల్లలు వృద్దులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు పందులను పూర్తిగా తీసివేయాలని చెబుతున్న పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## మరో చెట్టుకు పునర్జన్మను ఇచ్చిన ట్రాఫిక్ పోలీసులు

**సికింద్రాబాద్, ఆగస్టు 12 ( సిద్ధిపేట పవర్):**

ట్రాఫిక్ పోలీసులు మరొక చెట్టుకు పునర్జన్మ ఇచ్చారు. మహాంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాట్నీ జంక్షన్ సమీపంలో ఉన్న ఓ పెల్టో ఫోరం చెట్టు కు సంబంధించి విస్తరించిన కొమ్మల కారణంగా వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దాంతో ట్రాఫిక్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం చెట్టును అక్కడ నుంచి నెమ్మదిగా తొలగించి, జాగ్రత్తగా వెటా ఫౌండేషన్ సహకారంతో జీహెచ్ఎమ్సీ సిబ్బంది సికింద్రాబాద్ మహబూబ్ కాలేజీ ఆవరణకు తరలించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు నజీముద్దీన్, శ్రీధర్, మహేశ్, మోహిత్ , సత్యానారాయణ పాల్గొన్నారు.



## తెలుగు వర్సిటి ఇంద్రజాలం కోర్సులో నేరుగా ప్రవేశం

**సికింద్రాబాద్, ఆగస్ట్ 12 ( సిద్ధిపేట పవర్) :**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2025 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించబడే డిప్లమా ఇన్ మ్యాజిక్ కోర్సులో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తుందని వర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు , ఔత్సహిక కళాకారులు తమ దరఖాస్తులను విశ్వవిద్యాలయం లోని సంబంధిత శాఖలో సమర్పించి నేరుగా ప్రవేశం పొందవచ్చని తెలిపారు. కోర్సులో చేరడానికి కనీస విద్యార్హత పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించిన వారందరు అర్హులేనని, కోర్సును ప్రతి రోజు సాయంత్రం వేళల్లో నాంపల్లి ప్రాంగణంలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం కోర్సు కో ఆర్డినేటర్ ప్రముఖ మెజిషియన్ సామల వేణు ను 9059794553, 9246150156 లలో సంప్రదించాలని రిజిస్ట్రార్ తెలిపారు.

## కరుడ గట్టిన అంతర్ జిల్లా దొంగ దబ్బేట బాల్ లింగం ను అరెస్టు చేసిన సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు

**సిద్ధిపేట పవర్**

గత కొన్ని సంవత్సరాల నుండి రాత్రి పగలు ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమ్మడి హైదరాబాద్ జిల్లా ఉమ్మడి వరంగల్ ఇతర జిల్లాలలో దొంగతనాలు చేసి పలుమార్లు జైలు శిక్ష అనుభవించి వచ్చిన నేరస్తుడు నేరస్థుని వివరాలు దబ్బేట బాల్ లింగం @ లింగం @ బాబు @ ప్రవీణ్ రాజ్ తండ్రి రాజయ్య, వయస్సు 30 సంవత్సరాలు, గ్రామం రాయవరం, మండలం జగదేవపూర్, జిల్లా సిద్దిపేట.సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ రంగధాంపల్లి విఘ్నేశ్వర నగర్ కు చెందిన తిరుగుళ్ళ కృష్ణమూర్తి శర్మ, అనును పురోహితం చేస్తూన్నాడు. తేది: 08.05.2025 నాడు తన భార్య జ్యోతి హైదరాబాద్ కు వెళ్ళగా కృష్ణమూర్తి శర్మ వృత్తి రీత్యా కరీంనగర్ కు వెళ్ళి తిరిగి సాయంత్రం 5.00 గంటలకు ఇంటికి వచ్చే చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఇంటి కప్ బోర్డ్ లో దాచి ఉంచిన 1. (5) తులాల బంగారు పెద్ద హారం, 2. (2) తులాల బంగారు నెక్లెస్, 3. (2) తులాల బంగారు మువ్వల హారం, 4. (1½) తులాల నల్లపూసల దండ కనిపించలేదని ఎవరో గుర్తుతెలియరు దొంగలు దొంగలించుకుని పోయినారని ఫిర్యాదు ఇవ్వగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినాడు. నిందితుని ఆచూకి గురించి ఫిర్యాదు ఇంటి సమీపమున గల సి.సి కెమెరాలను ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుని కదలికలపై నిఘా వేయనైనది. నిందితుడు ఈరోజు తేది: 12.08.2025 నాడు సిద్ధిపేటకు వస్తున్నాడని సమాచారం మేరకు సిద్ధిపేట బి.జె.ఆర్ చౌరస్తా వద్ద బంగారం అమ్మడానికి వచ్చి బ్యాగు వేసుకొని నిలబడి ఉండగా పట్టుకోని విచారించగా నిందితుడు తను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడు తన తల్లిదండ్రులతో కలిసి కుషాయిగూడ కాప్రా నందు ఉంటూ 7 వ. తరగతి చదువుచున్నా సమయంలో తన స్నేహితులతో కలిసి దొంగతనం చేయగా కుశాయిగూడ పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్ కు జువైనల్ హోంకు పంపించినారు. తర్వాత దొంగతనాలే వృత్తిగా మార్చుకోని కుషాయిగుడా, ఆల్వాల్, గజ్వేల్, సిద్దిపేటI టౌన్, హుస్నాబాద్, కరీంనగర్I టౌన్, కరీంనగర్II టౌన్, వరంగల్ యునివర్సిటి, కీసర, జగదేవ్ పూర్, జమ్మికుంట, నేరేడిమేట్, ఖార్ఖాన, సుభేదారి, గౌరారం, కుకునూర్ పల్లి, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో సుమారుగా 80 ఇంటి దొంగతనం కేసులు నమోదు అయి




చర్లపల్లి, చంచల్ గూడా, వరంగల్, కరీంనగర్, సిద్ధిపేట, సంగారెడ్డి జైళ్ళకు వెళ్ళినాడు. పై నేరస్తుని వద్ద నుండి 10.5 తులాల బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్ స్వాదిన పర్చుకోనైనది. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాస్, బాబు, రాజు, స్వామి శ్రీకాంత్, రమేష్ లను సిద్దిపేట ఎసిపి యం. రవీందర్ రెడ్డి, అభినందించి త్వరలో పోలీస్ కమిషనర్ మేడం గారి చేతులమీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఎసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో కూడా ఇంటి యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో కేసులు చేదించడం జరుగుతుందన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సూచించారు. ఎన్నో లక్షలు ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకుంటాము షాపులు పెట్టుకుంటాము 20 నుండి 30 వేల రూపాయల గురించి ఆలోచించకుండా తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకోవాలని సీసీ కెమెరాల ద్వారా భద్రత భరోసా సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ ఉంటుందన్నారు. పై నిందితున్ని సీసీ కెమెరాల ద్వారా గుర్తుపట్టి పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## రామేశ్వరం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను పంపిణీ చేసిన గ్రామ శ్రేయోభిలాషి బెల్లోజి రమేశ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ఆగస్టు 12, ప్రతినిధి**

మంగళవారం రోజున రామేశ్వరం పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పాఠశాల విద్యార్థులకు గ్రామ శ్రేయోభిలాషి బెల్లోజి రమేశ్ డొనేట్ చేసిన స్పోర్ట్స్ డ్రెస్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి వారు మాట్లాడారు.. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఇలాంటి కార్యములు చేయాలని తెలపడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 65 నుండి 105 కు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం శ్రీనివాస్ ను మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ను అభినందించడం జరిగింది.ఈ కార్యమంలో అక్బర్ పేటభూంపల్లిశాఖ మండల విద్యాధికారి అంజయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ , గ్రామ శ్రేయోభిలాషి పూజారి మల్లేశం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందంలో ఇస్మాయిల్, మాడుగుల శ్రీనివాస్, రాజేశం, కూరాకుల శ్రీనివాస్, నర్మద , మౌనిక, జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులను తొక్కడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మా..?

- **దళితలు రాజకీయంగా ఎదగకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర**
- **కొమ్ము విజయ్ పై దాడిని ఖండిస్తున్నాం**
- **తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేటశ్రీనివాస్**

**సిద్ధిపేట, పవర్ ఆగస్ట్ 12:**

దళితుల ఎదుగుదల ను ఓర్వలేకనే తుంకుంటా నర్సారెడ్డి ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ మీద దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేటశ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 3 న గజ్వేల్ లో రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ఆయన అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ దళితులపై దాడి చేస్తే చూస్తూ కూర్చోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులను రాజకీయం గా తొక్కడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ దాడిపై దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని, వెంటనే తూముకుంట నర్సారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. లేని యెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రొమాల బాబు, పేద మాతరి బాబు, బాకురి అశోక్, డప్పు చంద్రం, ఆనంద్, రజినీకాంత్, ఉపేందర్, వెంకటరమణ, భూపతి, శివ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి రూ. 5,000/ ఆర్థిక సహాయం అందజేత

**బీ ఆర్ యస్ నాయకులు చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్ చైర్మన్ చిలుకూరి మధు సుధాన్ రెడ్డి**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీ ఆర్ యస్ నాయకులు చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్ చైర్మన్ చిలుకూరి మధు సుధాన్ రెడ్డి మృతురాలు కుటుంబాన్ని పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం తో ఉండాలని తెలిపారు. మృతిరాలు కుటుంబానికి రూ. 5,000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. వీరితో పాటుగా మాజీ ఉప సర్పంచ్ కాదుర్ల రాజు ముక్కెర నాగరాజు జూపల్లి బంగారి ఆకారం నర్సింలు కేశపురం పెద్దులు ఈరమైన మైసయ్య దెశెట్టి భాస్కర్ కొలిప్యాక సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ఆగ్నేయాసియాలో తొలి తుల్సాప్రో చికిత్సలు ప్రారంభించిన కిమ్స్ హాస్పిటల్స్

**శస్త్రచికిత్స లేకుండా ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరుగుదల సమస్యకు విప్లవాత్మక చికిత్స**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 12 ( సిద్ధిపేట పవర్) :**

తూర్పున ఫిలిప్పీన్స్ నుంచి పడమరలో టర్కీ వరకు వ్యాపించిన ప్రాంతంలో, తుల్సాప్రో అనే అత్యాధునిక పద్ధతితో స్థానిక ప్రోస్టేట్ క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ పెరుగుదల సమస్యలతో బాధపడుతున్న రోగులను విజయవంతంగా చికిత్స చేసిన తొలి ఆసుపత్రిగా కిమ్స్ హాస్పిటల్స్ చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఈ చికిత్సను డే కేర్ విధానంలో నిర్వహించారు. ఇప్పటివరకు బహ్రెయిన్, దుబాయ్, మారిషస్‌లకు చెందిన ముగ్గురు విదేశీయులు సహా 13 మంది రోగులను విజయవంతంగా చికిత్స చేయడం ద్వారా, భారత వైద్య రంగంలో పెరుగుతున్న అంతర్జాతీయ ఖ్యాతి, వైద్య నైపుణ్య ప్రాముఖ్యతను కిమ్స్ ఆసుపత్రులు మరోసారి నిరూపించాయి. ప్రోస్టేట్ క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ పెరుగుదల సమస్యలు ఇటీవలి కాలంలో పురుషుల్లో వేగంగా పెరుగుతున్నాయి. సాధారణంగా వీటి కోసం క్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమవుతాయి. అయితే, ఒక ముఖ్యమైన పురోగతిగా కిమ్స్ ఆసుపత్రులు తుల్సాప్రో (ట్రాన్స్‌యూరేథ్రల్ అల్ట్రాసౌండ్ అబ్లేషన్ ప్రోస్టేట్) సిస్టమ్‌ను పరిచయం చేశాయి. ఇది విప్లవాత్మకమైన ఎంఆర్ఐ మార్గదర్శకత్వం కలిగిన అల్ట్రాసౌండ్ఆధారిత చికిత్సా విధానం. ఈ చికత్స ద్వారా ఎటువంటి కోతలు, కుట్లు అవసరం లేకుండా ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదు. భారతదేశంలోనే కాకుండా మొత్తం ఆగ్నేయాసియాలో ఇదే మొట్టమొదటిగా నిలిచింది. మంగళవారం కిమ్స్ ఆసుపత్రుల ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు ఈ అత్యాధునిక పరికరాన్ని ప్రారంభించారు. ఇటువంటి ప్రపంచ స్థాయి సాంకేతికతను భారత దేశానికి పరిచయం చేయడంలో తాము గర్వంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, “కిమ్స్‌లో మా రోగులకు ప్రపంచంలోని తాజా వైద్య విధానాలను చేరవేయడంలో కట్టుబడి ఉంది. తుల్సాప్రోతో, ఇప్పుడు మేము ప్రోస్టేట్ చికిత్సలో సంపూర్ణ సేవలను అందిస్తున్నాం. ఇందులో సాంప్రదాయ శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, రోబోటిక్ విధానాలు, అలాగే ఇప్పుడు ఎటువంటి కోతలు అవసరం లేని చికిత్సలు ఒకే చోట లభిస్తాయి అని తెలిపారు. అత్యంత ప్రమాద స్థితిలో ఉన్న రోగులకు అందించే వైద్య నైపుణ్యం, సేవల ప్రయోజనాలను కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు వివరించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ యూరాలజీ మరియు శస్త్రచికిత్స బృందంలోని ప్రముఖులు డాక్టర్ శ్రీకాంత్ మున్నా, డాక్టర్ కె.వి.ఆర్. ప్రసాద్, డాక్టర్ నీల్ నరేంద్ర త్రివేది తదితరులు హాజరయ్యారు.తుల్సాప్రోను పరిచయం చేయడంతో, కిమ్స్ ఆసుపత్రులు ప్రోస్టేట్ చికిత్సలో ఆసియా వ్యాప్తంగా కొత్త ప్రమాణాన్ని నెలకొల్పాయి. ఇది సాంప్రదాయ శస్త్రచికిత్సకు సురక్షితమైన, ప్రభావవంతమైన, ప్రపంచ స్థాయి ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది.



## ప్రముఖ రచయిత్రి, కవి అనిశెట్టి రజిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**మంజీర రచయితల సంఘం నాయకులు**

**సిద్ధిపేట, ఆగస్టు 12;** తెలంగాణ కు చెందిన ప్రముఖ రచయిత్రి, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత మరణించారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంజీర రచయితల సంఘం నాయకులు పేర్కొన్నారు. పూర్వ సాహిత్య అకాడమీ చైర్మన్, నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మంజీర రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కే. రంగాచారి, సిద్దెంకి యాదగిరి, అలాజ్ పూర్ శ్రీనివాస్, కె. అంజయ్య, తోట అశోక్, పొన్నాల బాలయ్య, భగవాన్ రెడ్డిలు రజిత మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అన్నారు. తెలంగాణ నుండి సమాజం పట్ల ఒక స్పష్టమైన అవగాహన తో బలమైన కవిత్వం రాసిన కవయిత్రి అనిశెట్టి రజిత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం లో ప్రజలపై అమలైన నిర్బంధం..అణిచివేత.. వివక్ష.. అసమానతలకు వ్యతిరేకంగా, స్త్రీలపై అమలైన వివక్షకు వ్యతిరేకంగా రజిత గొప్ప కవిత్వం రాశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం లో భాగస్వామి అయి రాష్ట్రానికి మద్దతుగా మంచి కవిత్వం రాశారు.. వ్యాసాలు రాశారు. కథలు కూడా రాశారు. మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట లో జరిగిన పలు సభలకు హాజరయ్యారని, కవిసమ్మేలణాల్లో కవిత్వం చదివారన్నారు. ఫిబ్రవరి 8,9 తేదీల్లో సిద్దిపేట విపంచి ఆడిటోరియం లో రెండు రోజుల పాటు ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ మహాసభలను రజిత, కాత్యాయని విద్మహే మేడం వేదిక ప్రతినిధులు కలిసి ఘనంగా




నిర్వహించారు. ఈసభల నిర్వహణ లో భాగస్వామి అయిన నాకు రజిత కమిట్మెంట్.. సాహిత్యం పట్ల ఆమెకు ఉన్న మక్కువ.. మహిళా రచయిత్రులను తయారు చేయాలనే ఆమె తపన ఎంతగానో నచ్చిందన్నారు. "సాహిత్యం పై అంబేద్కర్ ప్రభావం "అనే ఆశం పై ఈ రెండురోజుల జాతీయ సదస్సు గొప్పగా జరిగింది.. ఈ సభల నిర్వహణలో రజిత కీలకంగా వ్యవహరించారు. మంచి ప్రసంగం కూడా చేశారు. మరసం కు.. మరసం కవులకు సాహితీ మిత్రులకు రచయిత్రిగా సుపరిచితురాలిగా ఉన్న అనిశెట్టి రజిత మరణం వ్యక్తి గతంగా చాలా బాధ కలిగిస్తున్నది. ఆమె మరణం పట్ల మంజీరా రచయితల సంఘం ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నదన్నారు. ఆమె తన సాహిత్య రచనల ద్వారా సమాజానికి చేసిన సేవలు చిరస్థాయి గా నిలిచి ఉంటాయనీ, . అనిశెట్టి రజితకు జోహార్లు అర్పించారు.

## బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రాంచంద్రరావును కలిసిన మర్రి

**సికింద్రాబాద్, ఆగస్టు 12 ( సిద్దిపేట పవర్ ):**

రాష్ట్ర బీజేపీ యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గంలో కార్యకర్తలు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా రాష్ట బీజేపీ అద్యక్షులు రాంచందర్ రావు మర్రి పురూరవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తార్నాక లోని ఆయన నివాసంలో మర్రి పురూరవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రాంచంద్రరావు పురూరవరెడ్డి కి శాలువా కప్పి ఆశీర్వదించారు.





## యూరియ కొరత తీర్చాలని రైతుల నిరసన

**యూరియ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**సిద్దిపేట పవర్ నంగునూరు ఆగస్టు 12:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలం లో యూరియ ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని నంగునూరు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు నంగునూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు గత కెసిఆర్ ప్రభుత్వం లో యూరియ కోసం పడిగాపులు కాసే పరిస్థితి లేదనీ సకాలంలో యూరియా పెట్టుబడి సహాయం ఇచ్చిన ఘనత కెసిఆర్ గారిదన్నారు. గత పెద్దేళ్ల క్రితం చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం రైతు లు క్యూ లైన్ లో ఉండే పరిస్థితి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ అదే పునరావృతం అయ్యిందని.. యూరియా లెక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొరత తీర్చాలని డిమాండ్ చేసారు. నంగునూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సారయ్య, సోమిరెడ్డి, సీనియర్ నాయకులు కిష్టా రెడ్డి, కూతురు రాజిరెడ్డి రంగు రాజు గౌడ్ రామ్ రెడ్డి ఉల్లి మల్లయ్య మల్లేశం రాజయ్య మాజీ సర్పంచ్ లు, ఎండి అజీజ్ సతీష్ గౌడ్ పరశు రాములు ఎంపీటీసీ లు, బెదురు తిరుపతి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..



## ఎకో టూరిజంపై ఫోకస్ పెట్టండి

- అటవీ, రెవెన్యూ భూముల హద్దులు నిర్ధారించాలి
- జంతువుల దాడి బాధితులకు తక్షణ పరిహారం
- ప్రమోషన్లు.. అవార్డులకు ప్రతిపాదనలు పంపాలి
- అటవీ నిఘా కెమెరాలు ఐసీసీసీతో అనుసంధానం
- అధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో, ఆగస్ట్ 12 ( సిద్దిపేట పవర్) :** ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ లాంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని, మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు, అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులు ఉన్న ప్రజలు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళ్తున్నారన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వరంగల్‌లో జూను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలన్నారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలోనూ అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు, ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలన్నారు.



# సైబర్ నేరాల పై జాగ్రత్తగా ఉండాలి

**దుబ్బాక సీఐ శ్రీనివాస్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 12 ప్రతినిధి**

గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ దుబ్బాక, విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవి టీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిద్దిపేట షీటీమ్ బృందం పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి కన్నతల్లిదండ్రులతో చదువు నేర్పిన గురువులతో మర్యాదగా ప్రవర్తించాలి

కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది

**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**

దుబ్బాక సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు అంటే భయం వేడాలి ఏదైనా ఉంటే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి, పరీక్షలు అంటే భయపడవద్దు, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకూడదు, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలి, ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం, ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి, కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దు, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ స్వప్న, మరియు ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ రజని, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.






# సృష్టి కేసు సిట్ కు బదలాయింపు

- ఇప్పటి వరకు మొత్తం 25 మంది అరెస్ట్, రిమాండ్
- డాక్టర్ నమ్రతపై మొత్తం తొమ్మిది కేసులు నమోదు
- మీడియా సమావేశంలో నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

**సికింద్రాబాద్, ఆగస్టు12 ( సిద్దిపేట పవర్) :**

సంచలనం రేపిన సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలిటీ స్కామ్ కు సంబంధించిన కేసును ప్రభుత్వం నార్త్ జోన్ పోలీసుల నుంచి ప్రత్యేక విచారణ బృందం (సిట్) కు బదిలీ చేసింది. ఇకనుంచి సీసీఎస్ ఆధ్వర్యంలో పనిచేసే సిట్ లోని పోలీస్ అధికారులు సృష్టి కేసును సమగ్రంగా దర్యాప్తు చేస్తారు. ఈ విషయమై నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం డీసీపీ ఎస్.రష్మి పెరుమాళ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె సృష్టి కేసు లో తాము విచారణ జరిపిన అంశాలు, నిందితుల అరెస్ట్ ల గురించిన వివరాలను వెల్లడించారు.

**తొమ్మిది కేసులు...25 మంది అరెస్టు....:**

ఈ ఏడాది జూలై 27న సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పై మొదటి కేసు నమోదైంది. బాధిత దంపతుల ఫిర్యాదు మేరకు సరోగసి పేరుతో మోసం చేసినట్లు డాక్టర్ నమ్రతపై కేసు నమోదు తర్వాత వరసగా బాధితులు గోపాల పురం పోలీస్ స్టేషన్ కు వచ్చి తాము మోసపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఇప్పటి వరకు సృష్టి సెంటర్ డాక్టర్ నమ్రతపై మొత్తం తొమ్మిది కేసులు నమోదు కాగా మొత్తం 25 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. ఇల్లీగల్ సరోగసి, శిశువుల విక్రయం, సరోగసి మోసాల కేసులో అరెస్ట్ అయిన 25 మందిలో నలుగురు డాక్టర్లతో పాటు ల్యాబ్ టెక్నిషియన్స్, మేనేజర్స్,సూపర్ వైజర్స్,ఏజెంట్లు,బర్త్ పేరెంట్స్ లు ఉన్నారు. డాక్టర్ సూరి శ్రీమతి డాక్టర్ పేరున లెటర్ ప్యాడ్ తీసుకొని మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఐవీఎఫ్ కోసం సృష్టి సెంటర్ కు వచ్చిన పిల్లలు లేని దంపతులను మాయ మాటలు చెప్పిన డాక్టర్ నమ్రత ఇంకా ఎక్కువగా డబ్బులు వస్తాయనే దుర్బుద్ధితో సరోగసి వైపు వారిని మళ్ళించినట్లు దర్యాప్తు లో గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. ఐవీఎఫ్ అయితే కేవలం రూ.లక్ష నుంచి రూ 2లక్షలు మాత్రమే వస్తాయని, అదే సరోగసి అయితే రూ 30 నుంచి రూ 40 లక్షల వరకు గుంజవచ్చని ప్లాన్ వేసిన డాక్టర్ నమ్రత ఈజీ మనీ కోసం చాలా దారుణాలకు ఒడిగట్టినట్లు బాధితుల ఫిర్యాదులతో వెలుగు చూసింది. శిశువుల కొనుగోళ్ళ విషయంలో ఆడపిల్లలకు రూ 3లక్షలు, మగపిల్లలకు రూ 4 లక్షలు ఏజంట్లకు ఇస్తారని తెలిసింది. ఒక జంటకు సరోగసి పేరుతో డబ్బులు తీసుకొని, చనిపోయిన శిశువును ఇచ్చారు. మళ్ళీ ప్రాసెస్ కోసం మరో రూ 15 లక్షలు అవుతాయని అని చెప్పారని దంపతులు ఫిర్యాదుచేశారు. మరో దంపతులకు వేరే వారి పిల్లలను కొనుగోలు చేసి, సరోగసి చేసినట్లు నమ్మించి వారి నుంచి దాదాపు రూ 40 లక్షలు వసూలు చేశారు. కాని ఇచ్చిన బాబు డీఎన్ఏకు పేరేంట్స్ డీఎన్ఏ మ్యాచ్ కాకపోవడంతో సృష్టి మోసాల పుట్ట బట్టబయలైంది. అలాగే తన మెడికల్ లైసెన్స్ నెంబర్ తో పాటు, తన పేరుతో లెటర్ హెడ్స్ ను డాక్టర్ నమ్రత తనకు తెలియకుండా అక్రమంగా వాడుతోందని ఓ సీనియర్ గైనకాలజిస్ట్ ఫిర్యాదు చేశారు. వైజాగ్ కు చెందిన డాక్టర్ విద్యుల్లత తో పాటు డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు. సికింద్రాబాద్ లోని ఉన్న ఆసుపత్రిని కేవలం కన్సల్టెన్సీగా వాడుకుంటున్నట్లు గుర్తించారు. ఇక్కడ ఐవీఎఫ్ పేరుతో శాంపిల్స్ తీసుకుంటూ, మిగితా




సరోగసి ప్రాసెస్ అంతా వైజాగ్ లో నిర్వహించినట్లు తెలిపారు. బాధితుల్లో ఒక ఎన్ఆర్ఐ జంట కూడ ఉండగా, వీరినుంచి భారీ మొత్తంలో డాక్టర్ నమ్రత డబ్బులు వసూలు చేసింది. మహిళా నిందితుల్లో చాలా మంది అండాలు అమ్ముకున్న వారు ఉండగా, మరికొందరు సరోగసి తల్లులుగా నటించిన వాళ్ళు ఉన్నట్లు తెలిపారు. ఎవరైన దంపతులు సరోగసి కోసం సెంటర్ కు అప్రోచ్ అవగానే వాళ్ళకు కొన్ని రోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా సౌండ్ రిపోర్టు పంపుతారని, సరోగసి పద్దతిలో మీకు పుట్టబోయే పాప అంటూ స్కానింగ్ రిపోర్టు కూడ ఇస్తారని తెలిపారు. అదే సమయంలో నమ్రత ఏజంట్లు ఓ గర్భిణీని వెతికి పెడతారు. తొమ్మిది నెలల తర్వాత వైజాగ్ లో డెలివరీ చేసి, ఆ శిశువును సరోగసి ద్వారా పుట్టిన పాప అని దంపుతులను పూర్తిగా నమ్మించి, అప్పగిస్తారు. ఇలా దాదాపు 50కి పైగా నకిలీ సరోగసి మోసాలు జరిగినట్లు తెలిసింది. ఇంకా పూర్తిగా దర్యాప్తు చేస్తే మరిన్ని అంశాలు వెలుగు చూస్తాయన్నారు. డాక్టర్ నమ్రత మోసాలకు సంబంధించిన 2010 నుంచి ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 15 కేసులు నమోదు అయ్యాయని డీసీపీ తెలిపారు.

**అరెస్ట్ అయిన 25 మంది వీరే:**

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ ఓనర్ డాక్టర్ నమ్రత, ఆమె కుమారుడు, అడ్వకేట్ జయంత్ కృష్ణ, వైజాగ్ బ్రాంచీ మేనేజర్ కళ్యాణీ అచ్చాయమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ చెన్నారావు,గాంధీ ఆసుపత్రి అనిస్తీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్గుల సదానందం, ఏజంట్లు ధనశ్రీ సంతోషి,నందిని,బాబును విక్రయించిన దంపతులు అలీ అదిక్,నస్రీన్ బేగం,ఏజంట్ హర్షరాయ్,సూపర్ వైజర్ పవన్ మోహన కృష్ణ,నర్సు సురేఖ,ఏజెంట్ ఆషా బేగం,ఏజంట్ నయన్ దాస్,డాక్టర్ విద్యుల్లత,సబ్ ఏజంట్ షాహినా, గైనకాలజిస్ట్డాక్టర్ ఉషాదేవి, డాక్టర్ రవి, జూనియర్ ఎంబ్రాలజిస్ట్ రమ్య,సబ్ ఏజెంట్ లు రత్నం,మీనాక్షి,మెయిన్ ఏజంట్ సరోజ,బర్త్ పేరెంట్ కరుణశ్రీ,సబ్ ఏజంట్ లు విజయ్ కుమార్, యమునలను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు.

## నిండు గర్భిణీని భుజాలపైన ఎత్తుకెళ్ళిన భర్త

- గిరిజనులకు మౌళిక వసతులు ఏవీ...?
- మానవ హక్కుల కమిషన్ కు అడ్వకేట్ ఫిర్యాదు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 12 ( సిద్దిపేట పవర్) :**

రాష్ట్రంలో గిరిజనులు దారుణమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, వారికి కనీస మౌళిక వసతులు లేవంటూ హైదరాబాద్ కు చెందిన అడ్వకేట్ రామారావు ఇమ్మానేని రాష్ట మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఇటీవల సంగారెడ్డి జిల్లామునియా నాయక్ తండాలో గిరిజనుల దారుణమైన దుస్టితి వెలుగు చూసిందని అడ్వకేట్ పేర్కొన్నారు. నాగులగిద్ద మండలానికి చెందిన కౌశిబాయి అనే నెలలు నిండిన నిండు గర్భవతి ప్రసవ వేదనతో అల్లాడుతుంటే గర్భిణీని రెండున్నర కిలోమీటర్లు దూరంలో ఉన్న దవఖానకు భర్త తన భుజాల మీద ఎత్తుకొని తీసుకొని పోయాడని అడ్వకేట్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. దారిలోనే సదరు మహిళ ప్రసవిస్తే ఆశా వర్కర్లు సాయం చేశారన్నారు. రామారావు వేసిన పిటిషన్ ను విచారణకు స్వీకరించిన రాష్ట మానవ హక్కుల కమిషన్ డి.సంఖ్య 842/ఐఎన్/2025 గా నమోదు చేసి, విచారణ ప్రక్రియ ప్రారంభించింది.





## పేదింటి నవ వధువు కు రూ.5,000/ వేల ఆర్థిక సహాయం అందజేత

**బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్ చైర్మన్ చిలుకూరి మధు సుధాన్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** గజ్వెల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం ఆకారం వెంకటమ్మ కూతురు భాగ్య వివాహానికి బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్ చైర్మన్ చిలుకూరి మధు సుధాన్ రెడ్డి రూ. 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో పేద నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ కాదుర్ల రాజు ముక్కెర నాగరాజు జూపల్లి బంగారి ఆకారం నర్సింలు కేశపురం పెద్దులు ఈరమైన మైసయ్య దెశెట్టి భాస్కర్ కొలిప్యాక సాయిలు హనుమండ్ల రాజు తదితరులు ఉన్నారు.

